


మండిపోయ్యే ఎండలో రామ్మూర్తి బజార్లన్నీ గాలిస్తున్నాడు. ఒక పక్క అలుపూ, మరోపక్క దాహమూ ఆకలీ వేధిస్తున్నాయి. చివరకు నడిబజార్లో వున్న మిషన్ కొట్లోకి తొంగిచూసి దీర్ఘంగా నిట్టూర్చాడు.

లోపల ఆచారి ఏదో లెక్చర్ చెప్తూ పనివాళ్ళను నవ్విస్తున్నాడు. రామ్మూర్తిని చూడగానే మట్టికొట్టుకున్న పైజమా దులుపుకొని గబగబా రోడ్డుమీదికి వచ్చాడు, ఆచారి.

"నీ కోసం ఊరంతా వెదకాను. ఇక్కడ తగలడ్డావు నువ్వు." అన్నాడు విసుక్కుంటూ, రామ్మూర్తి!

"ఏమంత కొంప మునిగిపోయిందని? నన్ను కానాలూ, కోర్టూ-ఇంతకన్న వేరెక్కడ దొరకుతాను? అయినా నన్ను వెదకడమంత పిచ్చిపని నువ్వెందుకు పెట్టుకున్నావురా?" అన్నాడు ఆచారి బీడీ దమ్ము గట్టిగా లాగి.

"అవసరం వొచ్చింది కనుకనే! అక్కడ పనయిందా? ఇంకా మిగులు తగులూ ఏమన్నా ఉందా?" అన్నాడు, నడక సాగిస్తూ రామ్మూర్తి!

'పని లేదు పాడూ లేదు. అసలు సంగతేమిటి?'

'ఒకే ఆచారి! అక్కడ మండి బాగోచ్చింది.' అన్నాడు రామ్మూర్తి.

'ఇవాళొచ్చా! ఏం రాసింకేం?' అన్నాడు ఆచారి.

'ఇదిగో చదువు.' అని కథను ఆచారి చేతికిచ్చి 'ఇక్కడెందుకుగాని అలారా. కాఫీ హోటల్లో కూర్చుని మాట్లాడుకుందాం!' అంటూ అంద్ హోటల్లో కొచ్చి లోపల గదుల్లో ఫ్యాను క్రింద, కూర్చున్నారు. రెండు కాఫీలు తెప్పించాడు రామూర్తి. చదువుతూ చదువుతూ కాఫీ అందుకుని 'చిన్న కథ్నని రాసిందిరా!' అన్నాడాచారి.

'అదే కింద రాసింది చూడు. ఎవరో భక్తాన్ని మంచి చేసుకుంటిట. వాడు మనకు సాయపడుతాడని, వాడి ఎడ్రసుకు ఉత్తరాలు రాయమంటుంది.' అన్నాడు, అందులో తన కిష్టమున్నదీ లేనిదీ స్పష్టపరచకుండా, రామూర్తి.

'ఒరే మూర్తీ! తీరా అక్కడకు పిలిచింది మక్కెలిరక్కొట్టించదు కదా?'

'ఛీ ఛీ! ఇంతగా ప్రేమిస్తున్న నన్ను ఎలా కొట్టిస్తుందిరా? వెధవాలోచనా నువ్వును.' అన్నాడు రామూర్తి.

'అంగన నమ్మరాదు అన్నాడొకడు. అయినా కిటెంచి చేతిలేంచమన్నారు. ప్రేమాగీమా అని పిచ్చికూతలు కూయకు. ఎవరింటి మేడ కనుక, పెద్ద మనిషిలా కనిపిస్తావు కనుక, నన్ను చెరిరిందేమో' అన్నాడు ఆచారి.

నీ వెధవ ఊహాలు సమర్థనలు ఆపి జరగాలిసిందేమిటో చూడు' అన్నాడు రామమూర్తి.

'ఏముందీ—ఉన్నవాడివి ఉన్నట్టు తక్షణం బయలుదేరి ప్రేయసిని కలసుకొని కార్యక్రమం ఆలోచించు'

'నాకు సెలవు దొరకదు. ప్రస్తుతం మా మేనేజరుకూడా లేడు. ఇంకో వారం దాకా రాడు. ఎలా?' అన్నాడు రామమూర్తి.

'ఇంకేం ఈ విషయమే రాయి.'

'అదికాదురా ఒక పని చేస్తే?' అన్నాడు రామూర్తి. ఆచారి మొహంలోకి చూస్తూ.

'ఏమిటి?'

'నీవు ఒకసారి వెళ్ళొస్తే?' అన్నాడు రామూర్తి.

'నేనా? బాగుంది. బాగుందిరా! బాగుంది! అసలు అయ్యగారి పేరంటేటే, హుటక్! ఈ వేషాన్ని అక్కడకు పంపితే, ఈ మొహంతో నీ బ్రతుకు తెలుస్తుంది. నీ స్నేహితుడు లిటువంటి వాళ్ళని ఆ ప్రేయసికూడా తెలుస్తుంది. ఆమెకు నీమీదున్న మనసు కాస్తా పరారవుతుంది. అన్నట్టు ఇదివరకే రాసిందిగా! కాడీ వెధవనని!' అన్నాడు, ఆచారి.

"ఆమెకు నీమీద మంచి అభిప్రాయం ఉందిరా! నీకా విషయం తెలియదు." అన్నాడు రామూర్తి.

"అది నువ్వంటున్నావు!"

"నీవు వెళ్ళావంటే అన్నీ చక్కబేసుకొస్తావు." అన్నాడు రామూర్తి బతిమాలే గొంతుకతో.

"ఒద్దుగాని ఒకవారం ఆగి నువ్వే వెళ్ళరా!"

"నేను వెళ్ళినా వచ్చినా ఒకటేరా! నువ్వెళ్ళినంత బాగు నేను వెళితే ఉండదు. నేను వెళితే ఆమెను చూసి వచ్చేస్తాను. నీవు వెళితే పరిస్థితులు తెలుసుకొని,

ఇంకో ఆమెను పొందుపరచాలనిన వాళ్ళను చూస్తావు. నువ్వెళ్ళి రెండు రోజులుంటే ఇరవై మందిని ఒళ్ళో పెట్టుకుంటావ్! అవన్నీ నాకు చేరతావు. ఈ మాత్రం సాయం చేయలేవుట్రా?" అన్నాడు రామ్మూర్తి విస్కు-విస్కు మంటూ!

'నువ్వు అమృతం తాగిన దేహం పెట్టి, నవ్వుతో పుట్టిన మనసు పెట్టి ...ంచక్లేదురా! కచ్చితంగా వెళ్ళి కొ ... వెళతాను. అంతగా ఎదన్నా అంటే ... ఏమైనా తేడా వస్తే, నాకి గోదావరిలో ఎక్కు... ఆమెను తెస్తాను. కానీ, అదివరకు వాటి, ... సామీద పవిత్రప్రాయం లేక పోతే వెళ్ళిన పని జరగదు. అయినా నేను వెళ్ళి చేసే పెళ్ళుంటుంది ! పెళ్ళి నవ్వుం చేయమం టూనో చెప్పు' అన్నాడు ఆచారి, అర్థాంగీకారంతో.

'నువ్వెళ్ళి ఏమీ చెయ్యక్కర్లేదు. కవి పడి శాస్త్ర ప్రకర్షం చెప్పు. అక్కడ నుండి రావడానికి వీలుంటుందేమో ఆలోచించు. నేను రాసిన ఉత్తరం చూడు కాని రతీగా ఉంటుంది. ఫ్రెండైతే అక్కడి పరిస్థితులన్నీ తెలుసుకో! తరువాత కొంత తీసుకోవచ్చా!'

'అంటే ఇంకా నాకు వెళ్ళడం తప్పదంటావ్ ? అంతేనా ?' అన్నాడు మధ్యలో అందుకొని ఆచారి.

'కాదురా నువ్వెళ్ళితేనే నాకు బాగా ప్రకర్షంగా ఉంటుంది; ఉపయోగం కూడా ఉంది. ఆలోచించు' అన్నాడు మూర్తి.

'సరే లేరా, రేపు మధ్యాహ్నం బం డికి వెళతాను'

'రేపు మధ్యాహ్నం కాదు, రేపు రాత్రికి వెళ్ళు. ఇవాళ నాలు వ్రాస్తాను. వాళ్ళకెల్లుండి పొద్దున్న అందుతుంది. నీవు రాత్రికి చేరతావు. అందువల్ల ఏమీ గజిబిజి కాదు.' అన్నాడు రామ్మూర్తి.

"సరేలే." అని ఆచారి బయలుదేరాడు. ఇద్దరూ విడిపోయారు. ఒప్పించిన సంతోషంతో రామ్మూర్తి గబగబా ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

★

ప్రతిరోజూ స్కూలుకి తప్పకుండా వచ్చే వాడు. ఒకరోజు ఆమెను వెంబడించాడు ఆచారి. ఇంటిదాకా వెళ్ళాడు; తీరా చూసే ప్పటికి రామ్మూర్తి ఇంటి ముందుంటున్నారు. వరుసగా వారం రోజులిలా తిరిగాడు ఆచారి. రోజూ రామ్మూర్తి, ఆచారి కలుసుకుంటూ ఉండే వాళ్ళు. తరువాత రోజూ ఒక గంటసేపు రామ్మూర్తి మేడమీద గడిపేవాడు. ఇతర్ల కనుమానం ఉండదు. అసలు రామ్మూర్తి ఆచారీచిన్ననాటి స్నేహితులు. ఆచారి చదువుకునే రోజుల్లో పుస్తకాలు పారేసి, పంతుళ్ళను తిట్టి, పిల్లలనుకొట్టి, సుంటల్లో యాది, చదువు అంటే అంట కుండా చేసుకున్నాడు. కానీ రామ్మూర్తి స్నేహంమాత్రం ఉంది. తరువాత ఆ పుస్తకాలు ఈ పుస్తకాలు చదువుతూ, కుర్రపని నేర్చుకుంటూ, నాటకాల్లో తిరుగుతూ కాలం గడుపుతున్నాడు. పాతికేళ్లు వొచ్చినా పెళ్ళి పెటాకులూ లేకుండా నాటిక తిరగటంలోనే గడుపు తున్నాడు.

పెద్దిభొట్లదంతల్ల ఉన్నవాళ్ళ ఇంట్లో కొచ్చి పడ్డాడు రామ్మూర్తి. మేడా మిద్దెలూ కలిగి విద్యే చదువుతున్నాడు.

పిళ్లదరికీ, ఆ రోజుల్లో మెంటలిస్టున్నాలు స్వే హితులే కాదా పిల్లలతోపాటే పెరిగి పెద్ద దయింది. రామ్మూర్తి కాలేజీ పుస్తకాలు, ఆచారి ప్రపంచమనే పుస్తకం చది వారు.

ఈ మధ్య ఇదివరకటి కంటే ఎక్కు వగా ఆచారి రామ్మూర్తింటికి వస్తున్నాడు. రామ్మూర్తికి ఆచారంటే ఇష్టం; వాడి తో సరదాగా కాలం గడుస్తూంటుంది. ఆచారి రాతలోకల్లోని అంతరార్థం తెలి యదు. ఊళ్లో ఉన్న సంగం పనులు ఆచారి కెప్పుడూ ఉంటాయి. అన్నాధ కొరకైనా శిక్షాకాలానికైనా గడపగలడు. ఈ సుల్లో కొస్తున్న పిల్లనుకూడా మామూలుగానే పెంచబడిందాదు, ఏదో బావుకుందామని. ఈ మధ్య ఒకసారి అంజనేయాలయం వెనక భాగాన ఉండగా, ఆ అమ్మాయి అందరికీ కలిపి టీవించింది కూడాను. నలుగురూ ఎవరికివాళ్లు నవ్వు కొందంటే నవ్వు కొదనుకున్నారు. ఆ సంఘటన ఆచారి మనసులో అలాగే ఉండిపోయిం ది. తనవరకు తనమాత్రం తనసే తిట్టిం దనుకున్నాడు. ఆమెకూడా ఆచారిని కలిసేటిట్టింది. ఆ అవాక్యాయం ఆమె ఎప్పు డూ చేయలేదు పాపం! తిట్టినా ఆచారి మారలేదు; ఎలాగైనా ఆమె మనస్సు మార్చగలనసే ఆత్మ విశ్వాసం అతనిలో ఏ మూలో దాగివుంది.

ఆచారి రామ్మూర్తి కలిసి రోజూ షికారు వెళ్ళేవాళ్ళు. ఆరోజుకూడా మామూలుగా, ఒక గంటసేపు బాతా ఖానీ కొట్టి, ఇద్దరూ బయలుదేరారు షికారుకు. గడప దాటుతుండగా, ఎదు రింటిలో నుండి ఆమె గుమ్మంలోకొచ్చి నిలబడింది. ఆచారి తనను చూడ్డానికే నిల చుందని, ఇది రోజూ జరుగుతూన్నా తను గమనించటం లేదని అనుకున్నాడు. ఈ అనుకోడంలో అతని తప్పేముంటుంది? రామ్మూర్తికి విషయం అసలు తెలియదు కాబట్టి, రామ్మూర్తేమీ పట్టించుకో లేదు. ఇద్దరూ చాలా దూరం వచ్చేశారు. ఇసుక తిన్నెమీద కూర్చున్నారు.

మంగలి మాటల్లో తన సొంతం కోసం కాచుకొనివున్న పెద్దమనిషి ఒక విచిత్రాన్ని చూశాడు. మంగలి క్షవరం పూర్తిచేసిన ఆయన కుడిబుగ్గ మీద చిన్న కత్తిగాటు పెట్టాడు. షేవ్ కావాలని చేసింది కాని, ప్రమాద వశాత్తూ జరగలేదనుకున్నాడు, కాచు కొని కూర్చున్నాయన. క్షవరం పూర్తి కాగానే ఆ బుగ్గమీది గాయాన్ని గమనించకుండానే ఆయన వెళ్ళిపో య్యాడు. మంగలి పెద్దమనిషిని ఆహ్వా నించాడు.

'ఇప్పుడు వెళ్ళినాయన బుగ్గమీద కావాలని గాయం చేశావు - నాకు భయంగా వుంది' అన్నాడా పెద్ద మనిషి.

'అది నిజమే - నేను ఆయనింట్లో పనివాళ్ని ప్రేమించాను' అన్నాడు మంగలి.

'దానికీ, ఆయనబుగ్గమీద గాయం చేసేందుకూ సంబంధం ఏమిటి?'

'గురువారం రాత్రికి కలుసుకుం టానని నా ప్రియురాలికి చెప్పేం దుకు ఆ బుగ్గమీది గాయమే మా గుర్తు!' అన్నాడు మంగలి!

పంటా కిరణాలిద్దరిమీదా పడుతున్నాయి. చెట్ల నీడలు తూర్పు దిక్కుగా వాలి పోతున్నాయి. తూర్పున్న కాకపటికి రామ్మూర్తి విశ్వనాథ్ని భంగపరుస్తూ, 'ఆచారీ! ఈ ఉత్తరం చదవరా' అన్నాడు ఉత్తరాన్నందిస్తూ.

ఆచారి అందుకుంటూ 'ఎవర్రా రాశ్రా!' అన్నాడు.

'చదివి చూడు.'

'ఈ ఉత్తరం విప్పి లోపల లోపల కొంత చదివి సంతకం చూసి 'ఎవర్రా ఈ కమల?' అన్నాడు సాంతం చదవకుండా మధ్యలోనే.

'పైకి చదువు. మనిద్దరమేగా!' అన్నాడు రామ్మూర్తి, ఆచారివంక అదో విధంగా చూస్తూ.

ఆచారి పైకి చదివాడు.

'మీరనుకున్నట్లు నదురుకోడానికి నా అభ్యంతరం ఏమీ లేదు. కానీ, నా కక్కడ వీలు దొరకదు. మా అమ్మా, చెల్లెళ్ళూ ఎప్పుడూ నన్నంటి పెట్టుకొనుంటారు. మీరు రోజూ చూస్తూనే ఉన్నారుగా! అసలు రాత్రిళ్లు రావడానికి వీలుండదు. ఈ రాత్రికి సినిమాకు వెళ్ళాలనుకుంటున్నాం. సినిమా నుండి వచ్చాక, ఎలాగో మీతో కలిసి మాట్లాడాలనుకుంటున్నాను. మీరు సినిమా వదలేంత వరకూ దీపం ఉండటం చూడటం ఎందుకైనా మంచిది. మరో విషయం. అతనెవరు? రోజూ మీ యింటి కొచ్చి, మా యింటి వంక చూస్తుంటాడు! నేను వచ్చిన దగ్గర నుంచీ, కను చూపుకొక్కడా కదు వదల్యారు. అతను ఎందుకలా నా వంక చూస్తాడు? కొన్నిసార్లసారి నేవాళ యంలో ఎవరెవరితోనో కలిసి వెళ్లో అన్నారు. అందరినీ కలిసి తిట్టాను. రోజూ కావలా కాసేవాడు. ఆ రాత్రి వాడితో మీకు స్నేహమెందుకు? అతనెక్కడా మీకెక్కడ? ఎలాగైనా అతన్ని వదిలించుకోండి. రాత్రికి మీతో కలిసినప్పుడు, అన్ని విషయాలూ చెప్తాను. అతన్ని చూస్తే భయంగా ఉంది.

మీ కమల.

అంతా చదివి, చిరునవ్వుతో 'ఇదన్న మాట! నిజంగా ఆ మెప్పుట్టిలో నీవు నలిగిపోయావు. ఏది ఎలా ఉన్నా ఒకందుకు నన్ను నీవు క్షమించాలి. రెండోదానికి, నీవు నన్ను క్షమాపణ అడగాలి. ఆమెకూ నీకూ ఇలా ఉన్నదని నాకు తెలియదు. అయినా అందుకే మీ యింటికొస్తున్నందుకు మన్నించు. నీవు ఇంత జరుగుతున్నా నాతో చెప్పకుండా ఉన్నందుకు, నీవు నాకు క్షమాపణలు చెప్పుకో! రేపటినుండి నేను మీ యింటికిరాను. నన్ను కలసుకోవాలనుకున్నప్పుడు కబురు చెయ్యి. ఆమెను ఇంక నేనేమీ అనను. ఆమెను చూడను.' అతనిలో ఆశ్లే బాధపడే సూచనలు లేవు.

'ఆ దేమిట్రా అలాగంటావ్? నీ విషయం ఆమెకు తెలియదు. అందరిలానే నిన్ను చూసింది. అందువల్లనే ఇలా వ్రాసింది. ఆమె అభిప్రాయం సరైంది కాదని నాకు తెలుసు. ఈ రాత్రికి, ముందు నేను నీ విషయమే మాట్లాడతాను.' అన్నాడు ఓదార్పు ధోరణిలో.

'ఏదీ చేసినట్లుంది. ఇంతకన్న మంచి అభిప్రాయం ఆమెకు కలుగుతుందన్న ఆశ నాకు లోకాలానేఁ, అయినా నాకేం విచారం లేదు. ఆమె అభిప్రాయాన్నలాగే

ఉంచు. మంచిగా చూడకండా ఉంటే, కొద్ది మంచితనంతోనే మంచి వాళ్ళనిపిం చుకోగల్గుతాను. నీవు నా గురించి దేన్నా వాయించావనుకో! ఎంత మంచి నా మాటలంగా జరిగినా, అది మంచిదైంద పరిగ ణించరు. ఒకందుకు నాకు కష్టంగానూ, మరిటగానూ ఉంది. ఇంతసన్నిహితంగా మనం తిరుగుతున్నా, నీ రహస్యాన్ని నా కెందుకు చెప్పలేదు? ఈ విషయం నాకు తెలిసి ఉంటే ఆమె నన్నింత చెడుగా అర్థం చేసుకోకుండా నడుచుకుండే వాడిని. నీవు పోటీకి వస్తావనుకోంటూ లేమో? ఆచారి అంత దిగజారి పోయేవాడు కాడు. అయితే జరిగిందేమిటీ అంటే: అందం గా ఉన్న పిల్లకోసం అందరిలా నేనూ అర్రులు చాచాను. అందలేదు. ఇందుకు నష్టంగానీ కష్టంగానీ, నాకు లేదు. ఆమె నన్ను రాడీ అంది. ఎందుకంటే ఆమె కిష్టంలేదు కనుక. ఇష్టమైన వాడివి, నే చేసిన పోజులే నీవూ చేసుంటావు. నీవు రసికుడివయ్యావు. ఇది ఆడవాళ్ళ అసలు నైజం. నచ్చనవాడు దర్పంగా నడిస్తే, బడాయి డాబు అంటగడతారు. మాటూ 'అత పెకల్లాడా మీ దెక్కడా?' అని ప్రత్యక్షంగా రాసింది. తనకు నీవు నచ్చావు. నీ చేతిచేసినా గొప్పగానే ఉం టుంది. రేజలాను తాగాడంటే బాధ మరచిపోడానికి. మా యింటిపక్క రం గయ్య తాగాడంటే తాగుబోతు. నీచుడు. ఎందుకు తాగుతున్నాడన్నది రంగయ్య విషయంలో రాదు. వాడి పెళ్ళాం చచ్చా కనే వాడూ తాగటం మొదలెట్టాడు: ప్రేమకోసం, వెంకమ్మను మరువలేక తాగాడంటే పోలీసు కిరాసాయిం ఒప్పు కోక పాతికరూపాయల ఫైను కెలవాళ్ళ కైలా తప్పించావా? తప్పించరు. ఒక్కటి ఆలోచించు. నీకు రాత్రికి వస్తా నని ఉత్తరం రాసిందే. ఇది మంచివాళ్లు చేస్తారా? నీవు రాసినట్టే నేను రమ్మని ఉత్తరం రాస్తే, ఎంత లేవాల్సగా చిత్రించి ఉండేది! ఎందుకల్లా? నీమీద ఇష్టంఉంది కనుక నువ్వు ఏంరాసినా రుచిస్తుంది. నై సెద్యు చదివి నచ్చుతుం టుంది. ఆ మరక్క నేను ప్రాస్తే రాతిని కనుక అపవిత్రాలనమనుకుంటుంది' అన్నాడు, తనలో ఉన్న ఆవేదనను వెలిటపడేస్తూ.

ఆతనిలో రామమూర్తి మీద కోపం గాని, ఈర్ష్యగాని లేదు. ఐతే అది ఆ మాటల్లో ప్రతిబింబించలేదు.

'నా మీద పడేడుస్తా వెందుకురా? నేను చెప్పాలనుకుంటూనే ఉన్నా. ఆతకాలం అవసరం రాలేదే పోతే నేనేం చేసేది? అయినా నువ్వుకూడా ఆమె కోసం తిరుగుతున్నావని నాకేం తెలుసు?' అన్నాడు రామమూర్తి. చిరునవ్వు పెదాల మీద కనిపించింది. అది తెచ్చిపెట్టు కున్నది మాత్రం కాదు.

'ఏదీకావుగాని, అసలు సంగతేమై నా చెప్పు'

'ఏముందిరా! ఎరుకన్ని తెలుస్తూనే ఉన్నాయి కదా? రోజూ ఒకరొన్నకరం చూసుకుంటూ ఉండే వాళ్ళం. ఒక రోజు నా వంక చూస్తుంటే పిలిచాను. నవ్వి వెళ్ళి పోయింది. ఇంట్లో చెప్తుతుం దేమోనని భయపడ్డాను. ఆ రోజు మళ్ళీ కనిపించలేదు నాకెందుకు. మర్రోజు మళ్ళీ మామూలే! నేను రమ్మని పిల్వడం, తను రానని బెట్టుడడం, వారంరోజులు నన్ను పిచ్చివాణ్ణి చేసింది అసలు కనుక. ఆ

వాకిట్లో ఉండవట్టలేక, ఉత్తరం రాసి అందులో రాయిపెట్టి, నాలుగు పక్కలా చూసి, ఆమె చూస్తున్నప్పుడు విసిరాను. తరవాత దాన్ని యింట్లో వాళ్ళెవరు చూస్తారేమోనని నేను భయపడ్డం, అంతా మామూలే. కొత్తేం లేదు. రెండో రోజు ఒక ఉత్తరం ఆమె నా కందించింది. ఆమె చెల్లెలి ద్వారా ఉత్తరాలు మాత్రం ఈ నెల రోజుల నుండీ ఎడా తెరిపి లేకుండా రాకపోకలు జరుగుతున్నాయి. అంతే. ఇవాళ ఉత్తరంలో నీ సంగతి వచ్చింది కనుక, నీకు చూపించాను' అని నాలుగు ముక్కల్లో నెల రోజుల కథా చెప్పాడు, రామ్మూర్తి.

'అయితే యింతవరకూ ...' అని ఏదో అనబోతుండగా 'ఏమీ లేదు - వాళ్ళింట్లో ఆమె, మా మేడమీద నేను, నిలబడి ఒకర్నొకరం చూసుకోడం మాత్రమే జరిగింది.' అన్నాడు రామ్మూర్తి తొందరగా, ఆచారి మాటలాడుతాడనే భయం కాబోలు!

'అదృష్టవంతుడివి!' అన్నాడాచారి, దిగజారిపోతున్న సూర్యుణ్ణి చూస్తూ.

"నా కొంత అదృష్టం. పిచ్చివాణ్ణి చేసి పారేసింది. అమ్మమ్మో! ఈ ఆడాళ్ళతో గొడవే యిది. పిల్ల ఇంట్లో ఉంటారు. అన్నీ తెలుసుకుంటారు. నానా రభస చేస్తారు. ఏమీ తెలియనట్టూరు కుంటారు. పిచ్చెక్కి కాస్త కూ కూ స్త కూ బజార్న పడతారే మగరాయుళ్ళు, స్త్రీలు ఏమన్నా తోచుకుంటారనా? అట కాదే! వాళ్ళు చూస్తారో, పిల్ల చూస్తారో, సరి ఆ మేడమీద వచ్చేవాళ్ళ భయన్నా! తన కేం-కిటికీలో కూర్చొని, ఏ పత్రికనో అడ్డం పెట్టుకొని నవ్వుతుంది. ఒరే! అది సరే గాని, మనం కూడా సినిమాకు పోతే

ఒకపక్క వికసించుకుంటూ, లేదా అలా వడిపోతూ మరోపక్క లొంగిపోతున్న యీ లైంగిక వాంఛల రూపం ఎలాంటిది? అపోహలవల్ల జీవితాన్ని సర్వనాశనం చేసుకోవటంకన్న, లైంగిక విజ్ఞానాన్ని పొంది, పెడదార్ల పడకుండా ఒక కొత్త జీవితాన్ని అర్థంవుండీ, అనుభవించవలసిన దాన్ని ఏర్పరుచుకోలేమా? లైంగిక విజ్ఞాన అవశ్యకతకు ఆనాటినుంచీ మానవుడు చేసిన కృషి ఎలాంటిది? యీనాడు మనం తెలుసుకోదగిన అనేక విషయాలూ, ఆలోచించవలసిన అనేక సమస్యలకు దారి తెన్నుల్ని తీర్చిదిద్దిన వైజ్ఞానిక శాస్త్రీయ గ్రంథం—

'లైంగిక విజ్ఞానం'

హేవలాక్ ఎల్లిస్ రచనకు క్రాంతివాక్ అనువాదం

వెల రూపాయి. పోస్టేజి వేరు.

అభిసారిక ఏజెంట్లను అడగండి లేదా—

అభిసారిక కార్యాలయం, మద్రాసు-17.

రా?' అన్నాడు రామ్మూర్తి, వెళ్ళే అన్న ఉత్సాహం లోపల ఉంచుకొని. మూడుపొద్దులా చూదాం ఆ సినిమాను.

'వెళదాం పదా! తప్పేముంది? ఈ ఉత్తరంలో వ్రాయలేదుగాని లోపలున్న భావమే అది' అన్నాడాచారి.

ఇద్దరూ ఇసుక దులుపుకొని లేచి బయలుదేరారు. హాలుకు చేరేప్పటికి ఆట మొదలెట్టారు. చీకట్లో వెదుక్కుంటూ కుర్చీల్లో కూర్చున్నారు. కూర్చున్న ఇద్దరికీ ఆట ఇంటర్వెల్ ఎప్పుడు వేస్తారా అన్న ఆలోచన తప్ప మరో ధ్యాసే లేదు. రామ్మూర్తికి ఆమె వచ్చిందో, రాలేదో అన్న సంకోచం కూడా పట్టుకుంది. ఇంత కాలంనుండీ కాళ్ళరిగేట్టు తిరిగినా, కళ్లు కాయలు కాసేలా చూచినా, మళ్ళీ మూర్తిగాడు గద్దతన్నుకుపోయినట్టు తన్నుకున్నాడే అన్న విచారం లోపల ఉన్నా, ఇద్దరూ స్నేహితులు కావడంతో, రామ్మూర్తి మీద ఈర్ష్యాసూయలకు తావులేకుండా పోయింది. పైగా తన స్నేహితునకు దక్కినందుకు, సంతోషం కూడాను.

అసలు ఆచారి పైకి కనపిస్తున్నట్టు లోపల ఉండడు: ఎంత పోకిరిలా ఉంటాడో అంతగా పోట్లాటలకు దూరంగా ఉంటాడు. ఎంత ఉషారుగా కనబడుతూ ఉంటాడో, అంతదూరం ఆలోచిస్తాడు, ప్రతి చిన్నపనికి. ఈ విషయాలు అతనితో చెలిమిచేసి తిరిగిన వాళ్ళకుతప్ప ఇతరులకు తెలియవు. చాలా మంది ఆతనిని చూచి ఇతను పోకిరీ అని అనుకుంటారు. అనుకున్న వాళ్లతో వాలుగులోకాలు తిరిగి కొనసాగించుకుంటాడంతే. అతను చేసేది చేయగలిగింది, అతనిలోని దుర్గుణమో, సద్గుణమో, అతనికే తెలియదు. తెరమీద బొమ్మలు తిరిగి పోతున్నాయి. వీరు ఆలోచనలో ఏ మాట ఎప్పుడూ డోలో, అసలు తెరమీద బొమ్మలే అనుకున్నారో, ఇంకేమైనా అనుకున్నారో, సరిగా చూడడం లేదు. ఇద్దరూ చూస్తున్నది లైట్లు ఎప్పుడు వెలుగుతాయా అనే!

అంతలో దీపాలు వెలిగాయి. ఇద్దరూ ఆడవాళ్ల వైపుకు తలలు తిప్పారు. రామ్మూర్తి మెల్లిగా 'వచ్చాల్రా!' అన్నాడు. ఆచారి 'ఆఁ!' అన్నాడు. ఏమి అనడానికీ వీల్లేని పరిస్థితి. 'వస్తే వచ్చార్లే' అని విసురుగా అన్నా, తనకు ఇష్టం లేదు అనుకుంటాడు రామ్మూర్తి! ముభావంగా ఊరుకున్నా తనకు ఈర్ష్య అనుకుంటాడు. అందుకే అంటీ అంటనట్టు 'ఆఁ!' అన్నాడాచారి.

మళ్ళీ దీపాలారడం, ఆగిన దగ్గరనుండీ ఆట సాగడం, అయిపోవడం జరిగింది. ఇంటి దాకా వచ్చి ఒదిలిపెట్టి వెళ్ళి పోయాడాచారి. ఊరంతా మాటు మణిగింది. కొత్తగా ఆ వూరుకు కరెంటు వచ్చింది. కొన్ని బజార్లకు కరెంటు లేదు. రామ్మూర్తి బజారుకు చీకటి తప్ప లేదు. రామ్మూర్తి భోజనం ముగించుకొని మేడమీద కిటికీలో దీపం పెట్టుకు కూర్చున్నాడు, ఎదురింటి వైపు ఆతృతతో చూస్తూ.

చాలా సేపయ్యాక తరువాత, ఎదురింటి లోనుండి ఓ సన్న కోష్టకష్టంగా వచ్చింది.

గబగా మేడదిగి గుమ్మంలోకి వెళ్ళి నిలబడ్డాడు. ఆ నీడ మూర్తికి దూరంగా నిలబడింది. 'లోపలికి రా' అన్నాడు.

చీకటిలో నుంచి సమాధానం రాలేదు.

“అంతా నిద్రపోయారు. రా-ఫరవాలేదు” అన్నాడు మూర్తి. ఆమె వెనక్కడుగు వేసింది. అతను కూడా అనుసరించి వెళ్ళాడు; ఎదురింటి జామకొమ్మల కింద నిలబడింది. చేయపట్టుకోబోయాడు మూర్తి. ఆమె ఇంకా వెనక్కు వెళ్ళి నిలచింది.

'ఎందుకీ భయం? నా గదికి వెళదాం రా' అన్నాడు.

'ఇవాళ కాదు; రేపు' అంది ఒణికే గొంతుకతో!

'ఇవాళేం?' అన్నాడు రామ్మూర్తి.

'ఇంకా మా వాళ్లు మేలుకొనే ఉన్నారు. నన్ను పిలుస్తారు. రేపు రాత్రికి తప్పకుండా మీ గదికి వస్తాను. గది తలుపులు తీసి ఉంచండి. నా కెప్పుడు నిద్ర మెలకువస్తే అప్పుడొస్తాను. మీరు నా కోసం నిద్ర మేల్కొనవసరం లేదు. నేనే మిమ్మల్ని నిద్ర లేపుతాను.' అందామె.

అతను దగ్గరకు జరిగాడు. 'రేపు' అని తప్పించుకుని వెళ్ళిపోయిందామె!

'చేతిక్కొచ్చినట్టు చిక్కి జారిపోయావు' అన్న పద్యం తలచుకుంటూ, మాట్లాడిన సంతోషంతో, మళ్ళీ రేపొస్తుందన్న ఆశతో మంచంమీద పడి, నిద్రరాక రేపటికి ఎలామాట్లాడాలా? అనుకొంటూ ఎప్పుడు కన్నుమూశాడో, అతనికే తెలియదు.

మరురోజాచారి వాళ్ళింటికి వెళ్ళలేదు. ఆచారిని వెదుక్కుంటూ రామ్మూర్తి వెళ్ళి జరిగిందంతా చెప్పాడు.

'నేనింక మీయింటికి రావడం బాగుండదు. రోజూ ఇక్కడే కలుసుకుందాం' అన్నాడు ఆచారి.

ఆరాత్రి భోజనం ముగించుకొని పైకి వెళ్లి తలుపు బార్లాగా తీసి పడుకున్నాడు. రంగుల కాగితాలు ఉంటే స్వాగతం అని వ్రాసి, బైట అంటించేవాడే! నిద్ర రాలేదు. ఎదిరింట్లో అంతా మాటు మణిగింది. ఊరంతా సద్దణిగింది. కొబ్బరిచెట్ల మీద కొంగలగోల. ఆకాశం చిల్లుల దుప్పటిని జ్ఞాపకం చేస్తోంది. సముద్రపు చల్లగాలి తెరచిన ద్వారంలోనుంచి ప్రవేశించి, కాలెండరుతో ఆడుకొంటోంది. ఎదురింటి జామకొమ్మ లూగుతున్నాయి. ఇతని కళ్ళలాగా దీపంకూడా మేలుకొని ఉంది. ఇంకా రాలేదేమాని ఆలోచిస్తూ, వస్తే ఏమని మాట్లాడాలని? ఏంచేస్తుందని? ఆలోచనమీదాలోచనతో నిద్రపోయాడు.

తాలూకాలో ఒక గంట కొట్టారు. ఆ గంటవిని లేచివస్తున్నట్లామె మెల్లిగా బయలుదేరి మేడ మెట్లెక్కింది. ఆమెకా మేడ అలవాటే. అతను లేనప్పుడు చాలాసార్లు వచ్చింది. అయితే రాత్రిప్పు కాదు——పగలు. అడుగులతో గిన్నా పాటికి. సగానికి వెళ్ళి, దీపం తగ్గించింది. తలవైపుచేరి మెల్లిగా అతని చెంపలను తాకింది.

లేచీలేవకను, విలాసంగా గుండెలమీద తట్టింది. ఆడమనిషి, కాకపోతే నిజంగా రామరాజును పాపారాయుడు తట్టి లేపు

కున్నావనుకొన్నావు! ఆ చేతిని అలాగే సుందరి మీద కొట్టుకుంటూ 'ఒచ్చావా? ఇవాళ రావేమో ననుకున్నాను' అన్నాడు మూర్తి.

'ఒస్తా నన్నానుగా!' అంది, ఆతని చేతులలోనుండి తనచేతిని లాక్కుంటూ.

'అప్పనునుంచో! నిద్రపోయేవేమోనను కున్నా' అన్నాడు. ఆమెను దగ్గరకు తీసుకోవాలన్న ప్రయత్నం చేతులు చేస్తూనే ఉన్నాయి.

'ఎలా నిద్ర పోతాను? అసలు నిద్ర వస్తేనా?' అంది; ఆతను చేతులతో చేస్తున్న ప్రయత్నం చూసి నవ్వుకొంటూ, ఆతని చేతులు తప్పుకుంటూ.

'సరే అయితే ఇలా కూర్చో!' అని పక్కకు జరిగి ఆమెను కూర్చోపెట్టి 'నిన్ను నా కృష్ణకోసం వాడుకోడానికి చూడ్డంలేదు. మనం పెళ్ళి చేసుకుందాం —నీ కిష్టమేనా?' అన్నాడు.

'నన్నా! విధవను పెళ్ళిచేసు కుంటారా?' అంది. ముఖంలోకి చూస్తూ, దీపాన్ని పెద్దది చేసి.

'నీవు...' అని ఏదో అనబోయాడు.

మధ్యలోనే 'అవును విధవను. నాకు తెలియకుండానే నా భర్త పోయాడు. పెళ్ళయినది నాకు సరిగా తెలియదు కూడాను.' అందామె.

'సరే కమలా! నీవు ప్రస్తుతం వెళ్ళి పో! నేను ఆలోచించి చెప్తాను. రేపు రాత్రికిక్కడుంటావా? ఒక్కమాట. నీకు పెళ్ళి చేసుకోవాలనుందా?' అన్నాడు.

'ఎవరి కుండదు?' అందామె.

'చాలు. నీ మాటమీద నీవు నిలబడు. నన్ను బాగా ఆలోచించుకోనివ్వు! చూస్తూ చూస్తూ నీ జీవితం పాడుచేయడం నా కిష్టంలేదు. తరువాత విచారించి ప్రయోజనం ఉండదు' అన్నాడు.

“మీకోసం నే నేదైనా చేస్తాను. నా సంగతంతా మీతో చెప్పాలని వచ్చాను. సాంతం విని తోచినట్టు చేయండి. మీరూ చదువుకున్నారు. ఆలోచించండి.” అంది. ముందాని కొకపక్క ఆతను, రెండవ

---

ముత్యాన్ని తయారుచేసే చేపను తయారుచేసినప్పుడు భగవంతుడు దాని రక్షణా, పోషణా గ్యారంటీ చేశాడు; దానికి గట్టి డిప్పను ఇచ్చి, శత్రువులనుంచి రక్షించాడు; ఆకలైనప్పుడు, డిప్పను ఎత్తగానే ఆహారం దొరికి పడుతుంది. ప్రపంచంలోని ఏ జీవరాశికీ ఇంతకన్న హాయిగా జీవితం గడవదు.

—కాని భగవంతుడు గద్దను సృష్టించి 'నీకున్నది నీలాకాశం, కింద వున్న భూమీ నీకు సరిహద్దులు. పోయి నీ ఇల్లు నీవు కట్టుకో, నీ బతుకు నీవు బతుకు' అన్నాడు. గద్ద పర్వతాగ్రంమీద గూడు కట్టుకుంది. తరవేగంతో వీచే గాలీ, చెట్లనుకూల్చే గాలివానా దాన్ని ప్రతిరోజూ భయపెడుతూనే ఉంటవి. ఇక ఆహారం కోసం అది మైళ్ళతరబడి ఎగురుతుంది; ఎండనక, వాననక, మంచు అనక, ఏది ఏమైనా సరే, అది నానా అవస్థలూ పడితేనేకాని ఆకలి తీరదు.

అమెరికన్ల పతాక చిహ్నం ముత్యాన్ని తయారుచేసే గుల్లచేప కాదు; గద్ద!

---

పక్కా ఆమె కూర్చున్నారు. ఆమె చెప్ప సాగింది.

'కథంటే బ్రహ్మాండ మనుకుంటేను. ఎంతో లేదు. మూడు ముక్కల్లో చెప్తాను. నాకు సరిగా తెలియని రోజుల్లో, మా నాయనమ్మ కోరిక తీరేందుకు నా పెళ్లి చేశారు. అప్పుడు నాకు పదకొండేళ్లు. నన్ను చేసుకున్నతనికి మూడో పెళ్లి. మొదటి సంబంధం కొడుకు చదువుతున్నాడు. అతను నా పెళ్లికి రాలేదు. చాలా వైభవంగా పెళ్లి జరిగింది. మా నాయనమ్మ అన్నమాట ప్రకారం ఏడాది తిరక్కుండా చచ్చి పోయింది. నేను పెద్ద మనిషి నయ్యాను. ఈ సంబరానికి మా వారొస్తూ బండి మీదనుండి పడి, విశాఖపట్నం ఆస్పత్రిలో చేరారు. ఈ దుర్వార్త మా కందగానే మా నాన్న తదితరులు వెళ్ళారు. వారాని కంతా వచ్చారు. నా మెళ్ళోతాడు, మంగళసూత్రం తెంచారు. గాజులు విరగ్గొట్టారు. ఆ రోజునుండి పూవులు పెట్టుకో కూడదన్నారు. బొట్టు పెట్టుకో వద్దన్నారు. అప్పుడు నేను ఆరవతరగతి చదువుతున్నాను. మా నాన్న మా అమ్మా ఘర్షణపడి, ఎలాగైతేనేం నన్ను మళ్ళీ స్కూల్లో చదివించారు. అంతలో మా నాన్నకు ఈ ఊరు బదిలీ అయింది. మళ్ళీ నాకు చదువు లేదు; సంధ్యా లేదు. మూడేళ్ళక్రితం, నా కొడుకు వరసయ్యే అతను సెలవులో వచ్చేవాడు. నన్ను 'పిన్నీ! పిన్నీ!' పిలిచేవాడు. వాళ్ళు గూడ రమ్మన్నారు. అతను M. B. B. S. పాసయ్యాడు. ఒకరోజు అతను 'పిన్నీ నీ జీవితం ఇలా పాడైపోయినందుకు నాకు చాలా విచారంగా ఉంది. నీకునచ్చిన వాళ్ళను పెళ్ళిచేస్తాను. ఉన్న ఆస్తి అంతా నీకే ఇస్తాను. లేదా నా స్నేహితులు ఉన్నారు; చాలా మంచివాళ్ళు, వాళ్ళల్లో ఒకరిని పెళ్లి చేసుకో! అయినా ఇక్కడెందుకు నీవు? రా నా వెంట' అన్నాడు. నే నానాడు నిట్టూర్పుమాత్రం విడిచాను. ఒకరోజు మా యింట్లో మా నాన్నతో ఘర్షణ పడ్డాడు, నన్నుగూర్చి. తరువాత మరోరోజు ఉత్తరం వచ్చింది. అందులో 'పిన్నీ! తల్లి లేనివాణ్ణి. తల్లిలా నిన్ను చూశాను. లోకం యింకోలా మనిద్దరినీ చూచింది. చివరకు తాతయ్య - అంటే మీ నాన్నకూడా, మరో దృష్టితోనే చూశాడు. అందుకే పోతున్నాను పిన్నీ! నేను మిలటరీలో చేరాను. నేను నీకు పుట్టక పోయినా, నేను నీ కంటే పెద్ద వాణ్ణయినా, నా తల్లి స్థానంలో వున్నందుకు నా ఖర్చులు పోను, నా జీతంలో 200 రూపాయలు నీ పేర పంపుతాను. నెల నెలా అది తీసుకుంటూండు. నిజంగా నీకు జరిగిన అక్రమానికి యీ మాత్రం పరిహారమే కాలేదు. నిన్ను సుఖపెట్టాలని ప్రయత్నించి చాలా విఫలుణ్ణయ్యాను. కనీసం నీవు మెచ్చినా నా ప్రయత్నం కొనసాగేది. నీవు ముఖ్యాధారంగా ఉన్నందువల్లనే, తాతయ్య వాళ్ళు తలమీది కొచ్చారు. ఆ ఉన్న భూములూ పుట్రలూ, దగ్గరుండి చేయించుకోండి నిన్ను కాదనే వాళ్ళెవరు? అన్నీ నీ పేర రిజిస్టరు చేయించి వచ్చాను. లోకాని కుపయోగపడే పనేదైనా చేయించు ఆ రాబడితో! నీకు ఎరుకగా నేను ఏనాడూ నిలబడను. నన్ను ఆశీర్వదిస్తూ ఉత్తరం వ్రా... పిన్నీ! అది యింకా ఇలాంటి మాటలే చాలా

ప్రాణాలు. ఆ ఉత్తరం చూచి నేను ఏడిచాను. ఆరోజు అన్నం సహించలేదు. సవతి కొడుకు, ఆస్తి కష్టంగా నిలబడతాడని మా నాన్న నాకు చాలా మాటి పోశాడు. ఎన్నో చెప్పాడు. ఒక్క ఏడాది గడిచింది. ఈ ఏడాది నాకు పోతున్నట్లే ఉంది. మా వాళ్లు ఖర్చు పెట్టుకుంటూనే ఉన్నారు. ఒకరోజు అతను యుద్ధభూమిలోనే చనిపోయినట్లు వార్త వొచ్చింది. యీ పాపమంతా నాకే నమిలించింది. యీ వార్త మా వాళ్లకు మాత్రం సువార్తగా నేవుంది. ఏనాటికైనా అతను తిరిగివస్తాడు. నాకు సుఖాలు కలుగజేస్తాడని ఆశించాను. నా ఇరవైయేళ్ళ జీవితం ఆడవిగాచిన వెన్నెల అవుతుందనుకోలేదు' అని కన్నీళ్లు కార్చింది.

'మీ వాళ్లు నీ పెళ్లి కెందుకు ఒప్పుకోరు?' అన్నాడు.

'ఏముంది? ఏడాదికి నాలుగు వేలూ న్నున్న ఆస్తి చూస్తూ చూస్తూ ఇంకొకరి కిస్తారా? నా సుఖం ఎలా పోతేనేం? వాళ్ళకు నా ఆస్తి దక్కాలంటే, నా పెళ్లి ఎలా చేస్తారు? నే నెవర్నైనా చేసుకుంటే ఆస్తి తీసుకు పోతానుకదూ? దానికి తగ్గట్టు నన్ను చేసుకున్న వాళ్ళకు వారసులుకూడా ఎవ్వరూ లేరు. ఉన్న ఒక్కడూ ఇలా పోయాడాయె. నాకిక వాళ్ళ కిచ్చేగా ఆస్తి! కులమని గోత్రమని వంశమని సాంప్రదాయమని నన్ను ఇలాగే ఉంచేశారని వాళ్లు చూస్తున్నారు.' అందామె.

'సరే. ఆలోచించుకో! నీ కిష్టమైతే మనం పెళ్లిచేసుకుందాం. ఆస్తి వాళ్ళకే రాసిచ్చెయ్. మనకక్కర్లేదు. పెళ్లిచేస్తా లేదా కనుక్కో!' అన్నాడు మూర్తి.

'ఆస్తి వాళ్ళకు దేనికి రాసివ్వడం? రాణీకి పంపించాలి నాకా హింసలూ పడ్డాను. నా చిన్న పంచిపెట్టాన్ను వాళ్ళ కివ్వలేదని నన్ను ఎంత రంపకోత పెట్టారో మీకేం తెలుసు? నా తాడు తెంచి నన్ను ఇంత హింసిస్తున్న వాళ్ళకు ఆస్తి రాసివ్వమనా? నేను చచ్చినా నా ఆస్తిని ఏ వితంతు శరణాలయానికో, ఏ ఆస్పత్రికో రాసి మరీ చచ్చిపోతాను. నాకు అండగా నిలబడే వాళ్లు లేక సతమతమౌతున్నాను. మీరు సాహసం చేయగలిగితే...' అని ఏదో ఆపబోయింది.

'ఉండు తొందరపడకు. నేను మా నాడితో ఆలోచించి, ఒక నిర్ణయానికి రావాలి.' అన్నాడు రామ్మూర్తి.

'మీ నాడెవరు?' అంది ఆశ్చర్యంగా, ఈ విషయంలో మూడో వాళ్ళకు స్థాన మివ్వడం ఇష్టంలేనట్లు.

'వాడే మా ఆధారి!' అన్నాడు.

'ఆధారా? అంటే?' అంది అర్థం కాక.

'వాడే నీవు ఈ ఉత్తరంలో వ్రాశావే— రాక్షసి అని.'

'అతనితోనా?' అందామె ఆశ్చర్యంగా.

'అవును వాడే! వాడి మంచితనం నీకు తెలియదు' అన్నాడు, ఆ 'మంచితనం' ఆమెకు నచ్చచెప్పటం ఎలాగో అతనికి తెలియక.

'ఏమోబాబూ—ఉత్త రాక్షసి!' అందామె.

'వాణ్ణి అర్థం చేసుకోలేరు. చాలా మంది చేసుకోలేరు. వాడికి నీవు రాసిన ఉత్తరం చూపాను. వాడేమన్నాడో తెలుసా?' అన్నాడు ప్రశ్నార్థకంగా మూర్తి.

'నేను రాసింది అతనికి చూపారా?' అంది భయంతో వొణికే గొంతుతో.

'మా ఇద్దరిమధ్యా రహస్యాలు లేవు. నా కెవరన్నా ఉన్నారూ అంటే, వాడే! వాడు కనిపించేదానికీ, వాడి అంతర్యానికీ చాలా తేడా ఉంది. వాడి ఆకారానికీ మనస్సుకూ సంబంధం లేదు' అన్నాడు.

'ఏమో! అతనికి తెలియడం నాకు ఇష్టం లేదు' అంది.

'మనకు సాయంగా ఏనాటికైనా నిలబడ గలిగినవాడు వాడొక్కడే! నీ ఉత్తరం చదివి చాలా బాధపడి, ఇన్నాళ్లూ చెప్పనందుకు చాలా కష్టపడ్డాడు. నిన్నేమీ అనలేదు. పైగా నిన్నటినుండి ఇక్కడికి రాలేదు. ఇక రానని ఖచ్చితంగా చెప్పాడు. వాడు రాడుకూడాను. ఇక నేనే వాణ్ణి వెదుక్కుంటూ వెళ్ళాలి.' అన్నాడు రామమూర్తి. అంతకన్న ఇంకేం చెపుతాడు!

'మీ యిష్టం. మీ మాటకు నేనెప్పుడూ కాదనను' అంది కమల.

'సరే వెళ్ళు. రేపు రావడానికి వీలుంటే చూడు. లేక పోతే ఎల్లుండి తప్పకుండా రా!' అని లేచి ఆమె చేతులు పట్టుకున్నాడు.

ఆమె 'రేపుకూడా వస్తాను.' అని లేచి వెళ్ళి పోయింది. పోతున్న ఆమెను గుమ్మందాకా పంపి, పడుకున్నాడు.

తాలూకాలో మూడు గంటలు కొట్టారు. మరు రోజు చాలా ఎండ యెక్కాక లేచి, ఆచారిని కలుసుకొని జరిగినదంతా చెప్పాడు.

'ఫూల్! నీకు ధైర్యముంటే చూడు. విధవా వివాహం, అందులోనూ, వర్ణ సంకరం. ఇది మీ యిద్దరితో పోయేది కాదు. మీకు ముందు ముందు సంతతి కలిగిందా? వాళ్ళ గతి, స్థితి, ఆలోచించండి. ఆమె చెప్పినట్లు ఆస్తి వాళ్ళకు రాసిచ్చి వచ్చారా మీ పొట్లు కుక్కల కన్న హీనం. ఆస్తి సంగతి అలా ఉంచెయ్యి. ఆస్త్రీని గురించి చేసుకున్నావని లోకం అంటుందని నీకు లోపల ఉండవచ్చు. అయినా, ఈ లోకంగాళ్ళ కోసం, విశాల్యార్థపరుడ్గాని ఇలా చేసుకోవలసిన అవసరం, ఆగత్యం, నీకేమొచ్చింది? ఇల్లంతా నీ దగ్గర డబ్బు లేకపోతే నీ ముఖం చూడరు. నీకు ఉద్యోగం దొరక్క పోవచ్చు. నీవు ఎవి మీద ఆధారపడి బ్రతకాలని?' అన్నాడు ఆచారి.

'అది కాదురా!' అని రామమూర్తి ఏదో అనబోయాడు. రామమూర్తిని ఖండిస్తూ,

'నేను చెప్పేది విని తరువాత నువ్వే డిసైడ్ చేయి. ఇంకా ఏమన్నానంటే! నీ సంతతి అని దానిని సంఘము సంతతని, వెళ్ళి క్కడు ఒప్పుకోదు. ఈ సంస్కారాలన్నీ కోటి దురద పాయుళ్ళు, బట్ట లేక్కు బట్టలు వగలున్న టాపికీ, నాటకాలాడు కోడానికీ పనికి వచ్చే వే! ఆచరణకూ దానికీ ఆరమైలు దూరం. అంటే ఆలోంటప్పుడు ఆ డబ్బు నీ దగ్గరుంటే, నిన్ను కాదనరు. యూ

వర్ణ సంకరం లాంటి విధవావివాహాలు చేసుకోవాలా ధరిత్రీ. నిన్ను సంఘ సంపూర్ణంగా ఈ లోకం చిత్రిస్తుంది. డబ్బెం తగల పద్ధతి. ధనాలా రాయుళ్ళంతా డబ్బు నాధారం చేసుకొని నడుస్తున్నారు లోకంలో. అలాటి డబ్బును కాదనడం, చేతగాని తనం, చేవ స్తం, అవుతుందిగానీ, తెంపరితనం, త్యాగం ఎలాగవుతుందిరా. పిచ్చివాగన్నా! నేను డబ్బును ప్రాముఖ్య విద్యనంటూ చేమా! ఇవ్వకుండా పేర్చుండను. ఆ పరిస్థితి, ఆ పద్ధతి లేదు. ఈ నాడు నీవు చేయబూనిన పని లేదు." అని ఆ పాడాడాడి.

"అంటే ఇంతకూ నన్నేం చేయమని నీ సలహా?" అన్నాడు మూర్తి.

"ఓ రేయ్! సలహా ఉచితమని, ఎలా పడితే అలా సలహా లివ్వకూడదు. సలహా ఉచితంగా కోరేందని ఆ సలహాను అతి, కాలా అనుసరించ కూడదు. నీకూ బుర్ర ఉంది గా ఆలోచించాలి. సాధక బాధకా లన్నీ ఆలోచించి కార్యరంగంలోకి దిగు"

'అంటే కమలను చేసుకో వద్దంటావా?' అన్నాడు రామ్మూర్తి.

'నేనామాట అన్నానా? సంగంలోకి వెళ్లి, పీటలమీదకూర్చుని, ముడివేసుకుని నీవు మునిగి, ఆమెను తెచ్చేవే, ఆ మెగేం కావాలి? ఇంటికొచ్చాకే సంస్కారానికి చెడుతుంది. ఆ మెదగ్గర డబ్బుంది కాబట్టి ఎలాగో బ్రతుకుతుంది. అదివేరే విషయం. ఇక ముందు, అంటే ఈ రంగంలోకి నీవు దిగినవెంటనే జరిగే పనులు కొన్ని ఇవి: నేను రూపంలోకూడా జరగవచ్చు. మీ యింట్లో ఈ విషయం తెలియగానే ఏడుపులు మొదలవుతాయి. విధవ పిల్లను, అందులోనూ వర్ణసంకర వివాహం, నీ తల్లి దండ్రీ ఒప్పుకుంటేంత వరకు ఇంకా నాగరికత పెరగలేదు. అదీకాక వాళ్ళు కోరుకున్న కట్నాలు, లాంఛనాలు, ఏటిలో కలిపి, ఏటో కొట్టుకుంగా వెళ్లి చేసుకుంటున్నావా అంటే నిన్ను ముందు కొంపలోనుంచి తొళ్లగొడతారు.'

'నామీదినలకే ఊహించాలా' అన్నాడు రామ్మూర్తి మధ్యలో.

'నాయనా నీ నా ఊహాల ప్రకారం జరగాలని ఎక్కడా లేదు. సరే ఊహించాలన్నావుగా: ఎక్కడ తింటావు? ఎక్కడ ఉంటావు?'

'ఈ లోపల ఉద్యోగం చూసుకుంటానుగా!' అన్నాడురామ్మూర్తి తేలిగ్గా.

'నీ కోసం రెడీగా కలుపుకుని తెరుచుకొనున్నా యేం ఉద్యోగాలు? అలా ఉంటే ఇంతమంది నిరుద్యోగులెందుకుంటార్రా? ఇల్లు వదిలితే, డబ్బు లేక పనికిరావు. డబ్బు లేకుంటే నీ మొహం ఎవరూ చూడరు. ముందు డబ్బు తరువాత ఉద్యోగం, తరువాత పెళ్ళి, ఇది నీ విషయంలో. ఇంక ఆమె విషయం- ఈ విషయం తెలిసిన క్షణంనుండీ, ఆమె పేరు సమాజానికి దూరం సమాజానికి పనవుతుంది. చిత్రవధ చేస్తారు. ఆడవాళ్ల విషయం కాబట్టి మాటీ పోటీ లాడతారు. ఆ మాటీ పోట్లతో ఆమె మనస్సు ముక్కలు చెక్కలవుతుంది. తరువాతామె ఏత్రింగా పిచ్చెక్కవచ్చు. నిన్ను మరచిపోవచ్చు, ఆ స్థితిని భరించలేక కాబట్టి తెలిసిన మనిషిగాకే, తండ్రి ఏ పల్లెల్లోకో టాన్స్ఫర్ చేయించుకోవచ్చు. అప్పుడు లైలా కోసం మజ్నూలాగా, రాళ్ళతో

బాధ్యతల్లో కొరతలకే ఒంటరితనాల విరహాల పాలౌతున్నావా? ఇంత పని చేసినందుకు ఆమెను పరాయివాళ్ళ కన్నుల భావుల్లో చూస్తారు. అదీ కాకుండా ఇం కొంచెం కూడా ఉంది. ఆమె మైనరో, మేజరో? అడిగాడు: చదువుకున్న వన్నావు. మేజరైతేనా కోర్టులు రికార్డు మైనరని నిరూపించవచ్చు. మైనరైతేంటా నీకు జైల్లోకి అన్నం పెట్టే రాత నాకు తప్పదు. ఆలోచించి మరీ చెయ్.' అన్నాడాచారి.

'ఆ విషయంలో ఆమె నమ్ముకున్నాను. ఏది ఏమైనా ఆమెను పెళ్లి చేసుకోవడం మాత్రం ఖాయం. తరువాత నేనేమైపోయినా నా కక్కరలేదు.' అన్నాడు చాలా గంభీరంగా రామ్మూర్తి.

'అచ్చా! ఎంత పిచ్చివాణ్ణి చేసిందిరా నిన్ను. భారతం రామాయణం చెప్పి నమ్మాను. జహాంగీరు షేర్ ఖానును చంపాడంటే ఏమోలే అనుకున్నా. అభిరుచి నిన్న మొన్న జరిగిన బ్రిటిష్ రాజా రాజ్యాన్ని త్యజించాడంటే సందిగ్ధావస్థలో పడ్డాను. అవన్నీ నిజమేనని ఇప్పుడు వాదిస్తావేంటి. ఒరే నాన్నా! ఒక్కమాట. జీవితాలంటే నాటకాలు కావు, నవలలు కావు. జాగ్రత్తగా నడుచుకో. మీరు ముందుగా పెళ్లి పెళ్లి గిళ్ళి అన్నారా? తిప్పరగ్గాడవతారు. మీ గొడవ మీరు పడకుండండి. ఎటూ ఇది బయటికిరాక మానదు. ఆ నాడు పట్టుదలగా నిలబడండి" అన్నాడు, ఆచారి.

'అంటే ఏమిట్రా?' అన్నాడు రామ్మూర్తి.

'అవక తవక చేసి అల్లరిపాలు గాకండి. అంతగా అడ్డం తిరిగినప్పుడు మరో విధంగా ఆలోచించి నడుచుకుందాం' సరేనా?' అన్నాడు ఆచారి ధైర్యమిస్తూ ఇద్దరూ విడిపోయారు రాత్రికి.

ఇలాగే గడిచిపోతున్న రోజుల్లో, కలుసుకుంటున్నారు; ఏదో మాట్లాడు కుంటున్నారు, కమలా రామ్మూర్తులు. కానీ, వాళ్ళు శారీరక సుఖాలేమీ పొంద లేదు. పెళ్ళి ప్రస్తావం ఎలాగో కమల తల్లి దండ్రులకు తెలిసింది. తెలిసిన వారం రోజుల్లో కమల రామ్మూర్తికి కనిపించ లేదు. కమల కనిపించడం లేదని ఆచారితో అన్నాడు. 'ఊరికెళ్ళిందేమో ఒస్తుంది లే' అన్నాడాచారి. ఆతనికి ఉన్న ఊళ్ళోనే ఉద్యోగం దొరికింది. పై చదువులకు పొమ్మని తండ్రి బలవంత పెట్టినా, రామ్మూర్తి ఒప్పుకోలేదు. అసలు రామ్మూర్తికి ఉద్యోగం చేయాలని లేదు. కూర్చొని తింటే కొండలు కూడా తరాలు వెళ్ళిపోతుంది. ఒక్కడే కొడుకు. ఒక రోజు కమల చెల్లెల్ని చిన్నింటి కొచ్చి నవ్వుతూ అడిగాడు 'మా అక్కయ్య కన పడదే'మని. 'ఊరికి వెళ్ళిందిగా' అంది.

'ఎందుకూ? ఏమిటూ?' అన్నాడు 'నాకు తెలియదని' ముక్తసరిగా సమాధానం చెప్పింది. పిలతరువాత రామ్మూర్తికో ఉత్తరం అందింది. అందులో 'మన విషయం మా వాళ్ళు పసిగట్టారు. నాకు తెలియకుండా, అనుకోకుండా మా అమ్మ గారి ఊరు చేర్చారు. ఇది ఒక అడవి. ఊరు పేరూ అగే. మీకు దాదాపు రెండువందల మైళ్ళ దూరంలో ఉన్నాను. మీరు ఇక్కడికి రావాలంటే చాలా కష్టం. నేను రావడం అసలే కాని పని. ఉత్తరం కూడా వ్రాయడానికి వీలు కాని ఊరు. నేనుకొన్ని ప్రయత్నాల్లో

ఉన్నాను. మీ జాబు చూసేభాగ్యం ఈ సారి జాబులో వ్రాస్తాను, అనిపించింది. ఆ తరువాత నాలుగు రోజులకు మరో జాబులో ఉత్తరం వ్రాసేందుకూ, ఆ ఊరువచ్చే పద్ధతులూ వ్రాసింది. ఒక కుర్రాణ్ణి మంచిచేసుకొని అతనిద్వారా ఉత్తరాలు జరిపింది. ఇలా కొన్నాళ్ళు జరిగాక, ఈ ఉత్తరం వ్రాసింది. ఆ ఉత్తరం తీసుకొని ఊరంతా తిరిగి ఆచారిని పట్టుకొని అన్నీ మాట్లాడి ఆచారిని పంపే యేర్పాట్లు చేశాడు రామ్మూర్తి. ఆచారికూడా మొదట ఇష్టపడకపోయినా, తరువాత ఒప్పుకున్నాడు.

★

అది నదీగోదావరిలో ఉన్న లంకల్లో ఒకటి. ఆ ఊరుకు .60-70 మైళ్ళలోపు రైలుమార్గం లేదు. ఆ ఊరుకు షుమారు 7 మైళ్ళల్లో బస్సుమార్గం ఉంది. ఈ యేడు మైళ్ళ నడకలో ఏ పక్కనుండి వచ్చినా కనీసం రెండు గోదావరి పాయలు అన్నా అడ్డం తగులుతాయి. పోతే కొద్ది నడకతో పోవాలంటే, గోదావరిలో స్టీమ్ లాంచీలో వస్తే, మూడు మైళ్ళల్లో ఆ ఊరు తగులుతుంది. 50 మైళ్ళు లాంచీలో రావాలి. అటువంటి లంకలో ఉంచారు కమలను.

కమల నానాతిప్పలుపడి, నాగన్న అనే కుర్రాడి సహాయంతో ఉత్తరాలు రాసి, జవాబులు తెప్పించుకుంటోంది. తీరా ఆచారి వస్తాడని తెలిశాక, ఊళ్లో గోల కాకుండా, అతన్ని కలుసుకునేందుకు నాగన్నను నియమించింది. ఎక్కువ కష్టం లేకుండానే నాగన్న ఆచారిని కలుసు కోగలిగాడు.

ఆ సాయంత్రం కమల నాగన్న ఇంట్లో ఆచారిని కలుసుకుంది.

'వారెందుకు రాలేదు?' అన్నది ఆచారి వచ్చినందుకు సంతోషం, రామ్మూర్తి రానందుకు విచారంతో! అయినా, తనకు తెలిసిన వాళ్ళలో ఏ ఒకరో ఒకరు లంకలో ఉన్నా, వాళ్ళు వచ్చినందుకు, చాలా తృప్తిపడింది.

'సెలవు దొరకలేదు, ఎలా వస్తాడు?' చాలా నిదానంగా, ఎక్కువ మాట్లాడితే ఏమనుకుంటుందో నన్నట్లు అన్నాడతను.

'బాగున్నారా?' అంది.

'ఆఁ. బాగానే ఉన్నాడు. ఉద్యోగం చూసుకున్నాడు. ఒక నెలజీతం కూడా అందుకున్నాడు' అని ఇలాటివే చాలా మాటలయ్యాక, చాలా ధైర్యం చెప్పాడు. మొదట్లో ఎంత సంకోచించాడో తరువాత అంత చనువుగా మాట్లాడాడు. అపరిచితుని ముందు కమల ఒక పసిపిల్లయి పోయింది. అతని మాటలు వింటూ అలానే నిలబడిపోయింది. అతని ధోరణికి ఆశ్చర్య పోయిందామె. నిజంగా ఇతను చాలా మంచివాడేనని నిర్ధారణ చేసుకుంది.

'మరి ఇప్పుడేం చేయాలి?' అన్నా డతను.

'నేను లంకలో ఉండలేను. యీ జీవితంకన్న ఆత్మహత్యమేలు. నన్ను ఎలాగైనా సరే వారి దగ్గరికి తీసుకెళ్ళండి. మీ కన్న నాకు ఇంకో దిక్కులేదు' అందామె జాలిగా.

ఆమె ఏ స్థితిలో వున్నదో గ్రహించాడతను. ఒక విధమైన ఆవేశంతో ఊగిపోయాడు.

‘సరే... రాత్రికి అందరూ నిద్ర పోయాక కాలువ దగ్గరికిరా. గుడ్డలు తెచ్చుకో. పిలుంచే దట్టుగా... మిగతా విషయాలు నేను చూస్తాను. నీకేం భయం లేదు’ అన్నాడతను.

ఆ సంగతి జ్ఞాపకానికి ఆమె నీరసించింది. ఏది ఏమైనా మాటల్లోనన్నా ధైర్యం చెప్పేవాళ్లు లేని స్థితిలో ఉం టారు! బాగస్వరానికి కట్టుబడిన పాముల్లే బిగిసోయిందామె.

అన్నమాటప్రకారం రాత్రి పది దాటాక, కాలువఒడ్డు చేరుకుంది. చిం దార పోసినట్లు వెన్నెల. పల్లని నీడలతో చెట్లు. ఆ చెట్లే లేకపోతే వాళ్లపనే మధ్యాహ్నంలో చెప్పలేం! ఇద్దరూ కాలువ దగ్గరకొచ్చారు. బల్లకట్టవతలఉంది. వెం టనే పైజామా, లాల్చీ విప్పి ఒడ్డున పారేసి, ధైర్యంతో నదిలోదూకి, ఈదు కుంటూవెళ్లి బల్లకట్టు లాక్కొచ్చి ఎక్కిం చుకు వెళ్లాడు. ఒళ్లో పనికి ఆమె సం దెలు నీరు కారిపోతున్నాయి. ఇతను మనిషేనా? అనుకుంది. ఆ మెచ్చుకోలే ధైర్యానికి నమ్మలేక నదిని దాటుతోంది. వెనక కనుక్కోస్తారా అన్న భయం లేకుంటే ఆమె నడిచేది కాదు.

నడుస్తూ ‘ఏమండీ! మీరు చూశారే కాలువ. ఆ కాలువంటే ఊరివాళ్ళకు ఎంతో భయం. మీరు...’ అని ఇంకా ఏదో అనబోతుండగా: ‘కమలా! నేను చూశానంటివే వాళ్ళొస్తారేమోనా! పట్టు కుంటారన్న భయం, పెళ్ళిఅన్న తొందర చూపించాయి. నేనే కాదు; ఎవరైనా ఈ సమయంలో చూస్తారు’ అన్నాడు. ‘ఏమోనబ్బా!’ అందామె. ఇలామాటల్లో ఆ తొందరలో వాళ్లు దాటిచ్చి దాదాపు అరగంటలో కాలానికి ఒక ఊరు చేరారు. ఆ ఊరు చేరేప్పటికే కాళ్లు పచ్చు బడ్డాయి. అక్కడలో ఒక స్నేహితుడి ఇంట్లో ఆ రాత్రి గడిపారు.

అంతలో తెల్లవారి అంతా లేచి కమల లేని సంగతి తెలిసి వెదకించారు. కని పించలేదు. దగ్గర ప్రాంతాలన్నీ గాలిం చారు. అయినా గోదావరిదాకా కని పించకపోవడంతో నీళ్ళల్లో పడ్డదని అనుకు న్నారు. బల్ల కట్టువాళ్ళడిగారు. వాడు ఎవరూ రాలేదన్నాడు. మరి రేపు ప్రొద్దు న్నకు శవం తేలుతుందని గోదావరి ఒడ్డున వెదకిస్తున్నారు.

ఆ రోజంతా గడిచి, సాయంత్రం ఆ ఊరు మీదుగా వెళ్లే లాంచీ ఎక్కాడు ఆదారి, కమలతో సహా. లాంచీలో మను ష్యులు అట్టేలేరు. మధ్య ఎక్కేవాళ్లు ఎక్కుతున్నారు; దిగేవాళ్ళు దిగుతు న్నారు. ఒకచోట ఒక అమ్మాయి ఎక్కింది. ఇద్దరూ ఈ రేవుల్లో పరి చయాలు. పక్కపక్కగా, చాలా హాయిగా ఉంది. ఆ సన్నని వెలుగులో ఆమె చాలా అం దంగా ఉంది. ఆదారికి ఎదురుగా, కమల పక్కన కూర్చున్నదామె.

లాంచీ నీళ్ళను చీల్చుకు వెళ్తో తోంది. అందమైన కగత్తె పారుతున్న గోదావరి. ఒడ్డునున్న చెట్లు వెనక్కు పరుగెత్తుతున్నాయి. వెన్నెల మెరిసిపో తోంది. చంద్రుడు నీళ్ళల్లో తొంగిచూస్తూ అల్లాడి పోతున్నాడు. చూడటానికి ఎంత అందంగా ఉందో, అంతభయంగానూ ఉంది. వాళ్ళంతా చూస్తూ ఆలోచిస్తున్నా డాదారి. అర్ధరాత్రి, పొద్దున్నలోగ చేరి, అక్కడేం చెయ్యాలి? వాళ్ల మనుష్యు

ఈపాటికి అక్కడ ఉండరా? ఉన్నా భరించలేరు.

ఆలోచిస్తూండగా మెత్తని కొన్ని అతని కాళ్లను తగిలాయి. ఎదురుగా ఉన్న ఆమెను చూశాడు. అతనిలో దాక్కున్న నరాలు తేలి కమ్మింది. చూడక తగిలాయేమో అనుకున్నాడు. మళ్ళీ తగిలాయి. మళ్లీ తలెత్తి చూశాడు. ఆమె పెదవి మీద వెన్నెల పరుగెత్తోంది. ఆ వెన్నెల్లో నవ్వుతున్న పెదవులు చూశాడు. ఇదంతా గమనిస్తూనే ఉంది కమల. ఆమెలో ఉన్న వాంఛలు కోరికలు మేలుకున్నాయి. ఆనాటి సంగతి తెలుసా మెకు. ఇన్ని తెలిసినవాడు, ఈ విషయాల్లో తక్కువగా ఉంటాడా అనుకుంది. అతని చేష్ట లన్నీ పసిపిల్లాడి ఆలోచించింది. తన కంటే అందంగా ఉన్న తనపక్క కూర్చున్న మనిషిని చూసింది. మోహంగా ఆమె అందగత్తె! ఆ అందాన్ని ఇనుమడింప చేసుకున్న కృత్రిమ సౌందర్యం కొంత. ఆమె చూపుల్లో ఉన్న ఆకర్షణ — ఆ జేబు నగాళ్ళను పలులో తీసుకోడానికి పనికి వచ్చే వాలుచూపులు! చిరునవ్వులు. ఇవన్నీ కనిపెట్టి చూస్తున్న కమలకు ఒళ్ళు మండింది.

కానీ! ఏం చేస్తుంది? అతని కాళ్లు తొక్కుతున్నా వెందుకని అడుగుతుందా? అడగడానికి ఏలాటిలు? ఏమీ అనలేదు. అలానే చూస్తోంది. ఇలాటి విషయాలు చాలాసార్లు విన్నది. ఇదే చూడడం. ఇందులో ఉన్న సుఖమేమిటో, తృప్తేమిటో ఆమెకు తెలియదు. కళ్ళుమూసుకొని ఆలోచిస్తోంది.

ఆనాటి కమలవంక చూశాడు. కమల కళ్లుమూసుకుంది. అలసి నిద్రపోతోందను కున్నాడు. ఎదురుగా కూర్చున్న మనిషి కాసక్కుండా కాళ్ళు, లాంచీ పక్కమెట్లను వెళ్ళింది. చప్పుడు చేయకుండా ఆనాటి కూడా పరీక్షగా చూసి, కమల నిద్ర పోతోందన్న నమ్మకం చిక్కాక, అతను కూడా నిదానంగా లేచి వెళ్ళాడు. పక్క మెట్లకు ఇద్దరూ వెళ్ళడం చూసి, కమల కూడా చప్పుడు చేయకుండా వెళ్లింది. పైన ఎవ్వరూ లేరు.

ఆమె పక్కమెట్లకు సగం ఎక్కి, అలానే నిలబడి పోయింది. ఒక్క మనిషి నిలుచున్నట్టుగా ఉంది. అక్కడ వెన్నెల, తెల్లగా ఉంది. ఆ తెల్లదనానికి నీళ్ళు ప్రతిబింబిస్తున్నాయి. అలలుగా లేచి గోదావరి అందంగా ఉంది. నవ్వుతున్నట్టు అలల ఉయ్యాల్లో చందమామ ఊగిసలా డుతున్నాడు. లాంచీ మోత, గాలి గోల, మూడాస్ట్ చీకటి నెత్తి కొత్తుకున్నట్టు చెట్లు నలుపు. అతని కౌగిలిలో ఉన్న ఆమె, రెండు చేతులూ అతని భుజాలమీద వేసి, 'ఈలాంటి రాత్రి ఒంటిగంటకు బొబ్బర్లంక చేరుతుంది. అక్కడ సత్రంలో, ఆమెను మరో గదిలో ఉంచి, నీవు వేరే గదిలో ఉండు. నీ గది తలుపులు తీసి ఉంచు. నా గదిలో దీపం ఒద్దు. అయినా ఇప్పుడు ఈపాటెక్కడ దొరకుతాయిలే. నేను తప్పకుండా వస్తా!' అంటున్నదామె.

'సరే తప్పకుండా రావాలి' అన్నాడు.

'ఓ, వస్తాగా!' అంది. ఆనాటి ఆమెను మరీ గట్టిగా గుండెల కదుముకొని, ఒక ముద్దు పెట్టుకున్నాడు. ఇదంతా చూస్తున్న కమలకు ఒళ్ళు వేడెక్కింది. నరా లన్నీ వేడెక్కాయి. మళ్ళీ ఆనాటిని లోపల తిట్టుకుంది. ఎందుకు తిట్టుకుందో ఆమెకే తెలియదు. తనకూ ఆనాటికీ

సంబంధం లేదని ఆమెకు బాగా తెలుసు. కింది కదుపు వేసి, మెట్లు చప్పుడు చేస్తూ దర్జాగా మెట్ల దగ్గరకొచ్చింది. డెక్కు మీదున్నామె అటునుండి దిగి, లోపలకు వెళ్ళి పోయింది. తరువాత కమల డెక్కు మీదికొచ్చింది.

'కింద లేకపోతే ఎక్కడున్నారోనని వచ్చాను. ఇక్కడున్నారెందుకు?' అంది కమల.

ఆచారి నిదానంగా తమాయించు కొని, 'నిద్ర పట్టలేదు. చల్లగా ఉంది. పైకివద్దామనివచ్చాను,' అన్నాడు. కమల ఆమెను చూడలేదని, వాళ్ళ మాటలు విన లేదని అతని నమ్మకం. ఇప్పుడేగా కింది నుండి వస్తున్నది అనుకున్నాడు.

'ఇక్కడ చాలా బాగా ఉంటుంది.' అందామె, ఆ బాగుఏమిటో మాటల్లో చెప్పలేక తన్నుకుంటూన్నట్లు.

'అవునవును. ఇక్కడ మంచుపడు తున్నట్టుంది. మీకు జబ్బు చేస్తుందేమో? కిందికి వెళ్ళండి!' అన్నాడు.

'మీరు రారా?' అంది కమల, అదో మోస్తరుగా.

'నాకు బాగా అలవాటే మంచులో తిరగడం. అసలు నేనెప్పుడూ ఇక్కడైతే పడుకుంటాను.' అన్నాడు.

'ఓఁ హోఁ!' అందామె. ఆలోచ నతో కిందికి వెళ్ళిపోయింది.

ఆమె చాలాసేపు ఆచారిని గూర్చి ఆలోచించింది. నేను నిద్రపోతే తప్ప కుండా ఆచారి దగ్గరకు వెళుతుందామె: ఈమెను వెళ్ళనీయకూడదు, అనుకుంది కమల. తనకూ ఆచారికీ ఏం సంబంధం, ఆమెతో అతనుంటే నష్టమేమిటి, అన్న ప్రశ్నే ఆమెకురాలేదు. ఆచారిని గూర్చి ఆమెను గూర్చి ఏవో పిచ్చి ఆలోచనలు చేస్తూ కన్ను మూసింది — తెలియకుండానే! తెలిస్తే కన్ను మూసేదే కాదు...

బొబ్బర్లంక లేచింది లాంచి. ఇంకా డెక్కుమీద మాట్లాడుకున్నట్టు కమలను మరోగదిలోఉంచి, జాగ్రత్తని చెప్పి తను వేరేగదిలో పడుకున్నాడు ఆచారి. అన్నట్టుగా ఆ వచ్చిన మనిషి అతని గదిలో దూరింది. అతను ఆ చీకటిలో ఆమెను తన గుండెల కదుముకొని, ఏవేవో గుసగుస లామె చెబుతుంటే అన్నీ విం టున్నాడు. తను ఇదంతా చూస్తూ సహించలేక పోయింది. ఆమెలో నిద్రలో వున్న కోరికలు పడగ లెత్తాయి. విలవిలా కంపించిపోయింది. 'ఆచారీ!' అంది. కన్ను తెరచింది. అదంతా కల! ఎదురుగా ఇద్దరూ లాంచీ కిటికీలోనుండి గుసగుస లాడుకుంటున్నట్టు గోదావరిని చూస్తున్నారు. కమలకు సిగ్గువేసింది. ఇదంతా ఏమిటో అర్థంకాలేదు. పుట్టినదగ్గరనుండీ తనకు తెలియని ఆ అనుభవంలోని ఆకర్షణ! మగ గుండెలమీద తను ఇంతవరకూ నిద్ర పోలేదే! రహస్యంగా మగవారి చెవుల్లో ఏమీ చెప్పలేదే! తన చెక్కిళ్ళను ఏ మగ పెదవులూ అంటలేదే! ఈ యౌవ్వనం వృథా ఐందనే దుఃఖం కలిగింది. అతన్ని తాకుతుంటూ పరాయిపిల్ల అలా కిటికీలో నుండి చూస్తున్నందుకు నొచ్చుకుంది. ఆ అవకాశం యిచ్చిన ఆచారిమీద ఆమెకు కోపంకూడా వచ్చింది. కానీ, ఏం చేయ గలదు? అతన్నిగూర్చి చాలా తీవ్రంగా ఆలోచించింది. ఆచారి నిజంగా ఎంత మంచివాడు! అన్న అభిప్రాయం మిగిలింది. ఆచారి ఎంత సాహసి!

అన్న ఆశ్చర్యం కలిగింది. ఆచారికూడా అందగాడే నన్నుంటరకువచ్చి ఆగిపోయిం దాలోచన. లాంచీకూడా బొబ్బర్లంక రేవులో ఆగింది.

లాంచీకి ఎదురుగానున్న సత్రం, పడ మటి దిక్కుకు పోతున్న చంద్రుని వెలుగు దారి చూపుతుండగా కమలా ఆచారి సత్రంలో దిగి, తాళంచేసి, రెండు గదులు తీసుకొని, మొదటి గదిలో కమల నుంచి 'లోపల గడియవేసుకొని పడు కోండి.' అని సత్రం వాళ్ళిచ్చిన దీపం ఆమెకిచ్చి, పక్క గదిలోనికతను వెళ్ళి పోయాడు. ఇంతలో నిశ్శబ్దతో వచ్చిన ఆ విలాసినికూడా సత్రంలో మరో గది తీసు కుంది.

ఆచారి గదిలో, వెన్నెల కిటికీలో నుండి పడుతోంది. దుప్పటి క్రిందపరచు కొని, సంచి తలక్రింద పెట్టుకొని పడు కున్నా, అతనికి నిద్రపట్టలేదు. ఆమె రాలేదే అన్న ఆలోచనలో ఉన్నాడు. యీమె ఎవరు? యీ ఆలోచనలకు ఒడ్డులేదు. క్రమంగా మగత వొచ్చింది. అంతలో తలుపు తోసుకుంటూ ఆడ మనిషి, తడబడే కాళ్ళతో వచ్చింది. ఆ చప్పుడుకు ఆచారి అదిరిపడి లేచాడు. తెరచిన కిటికీలో నుండి గదిలోనికొచ్చిన వెన్నెల వెలుగులో, గోదావరి గాలిలో, గబ గబా లేచి, ఆమెను కౌగిలి లోనికి తీసుకున్నాడు. కౌగిలిలో ఇమడ కుండా ఆమె చాలా ప్రయత్నించింది. కాని ఆచారి బలం ముందు అబల బలం ఏమంత? పెదవి విప్పి ఏదో అనాలను కుంది. కానీ ఆచారి పెదవులు ఆమె పెదవులను కప్పేశాయి. అతని చేతుల్లో, భుజాలమీద చేతులువేసి అతనిలో కలసి పోయిందామె. చాలా సేపటికి భుజాల మీదున్న చేతులతో అతని తలను నిమిరిం చింది. అలానే పోయి, అతని గుండెలమీద వాలి నిదురపోవాలని ప్రయత్నిస్తుండగా, తలుపు తెరచుకొని ఇంకో ఆడ శరీరం లోపలికొచ్చింది. ఆ వొచ్చినది కౌగిలిలో ఉన్న ఈమెను తెలియదు. ఆచారి లేచ బోతూ 'కమలా! ఎందు కొచ్చావు? ఏం కావాలి?' అన్నాడు ఆశ్చర్యంతో.

గుండెలమీదున్న మనిషి 'నాకేమీ వద్దు. ఇలా ఇలానే నీ కౌగిలిలో, నీ గుం డెల మీద నిద్రపోనీయ్' అంది, ఇంకా. గుండెలను ఒత్తుకుంటూను. 'కమలా!' అన్నాడాశ్చర్యంగా ఆచారి. పడుకున్న గుమ్మంలో ఉన్న మనిషి 'ఆమె నాకే మీ కాదన్నావే! ఛీ ఛీ మగాడ్ని నమ్మి నంత బుద్ధితక్కువలేదు.' అంది. కోపంతో తలుపులు వేసిన చప్పుడులో ఆమె పాదాల సవ్వడి కలిసి పోయింది. ★


## అభిసారిక

1954 జూలైనుంచి, 1954 డిసెంబర్ వరకూ 6 సంచికల మొదటి బైండు రూ. 3-8-0.

1955 జనవరినుంచి, 1955 జూన్ వరకూ రెండో బైండు రూ. 3-8-0.

రెండు బైండ్లు ఒకేసారి కొంటే రూ. 6-0-0.

అభిసారిక కార్యాలయం,
మద్రాసు-17.